దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
బుధవారం । 10 । జూన్ । 2026

## గోదాములను రైస్ మిల్లులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**తొలి సమయం పెబ్బేరు జూన్ 9**

పెబ్బేర్ ఉమ్మడి మండలంలో గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ శ్రీరంగాపురం మండలం పరిధిలోని లక్ష్మి వారహి ఇండస్ట్రీ, పెబ్బేరు పరి ధిలో రాధాకృష్ణ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా మిల్లుల గోదాముల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాములు, మిల్లుల వద్ద వరి ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లుల్లో వేగంగా దించుకోవాలని స్పష్టం చేశారు. లారీలలో ఉన్న ధాన్యం పై టార్పాలిన్లు కప్పి ఉంచాలన్నారు. ఆ మిల్లుల వద్ద లారీలను ఎక్కువ సమయం వేచి ఉం చకుండా తగ్గించేందుకు గాను హమాలీల (కార్మికుల) సంఖ్యను పెంచుకోవాలని మిల్లర్లకు చెప్పారు. మిల్లుకు వచ్చిన ధాన్యం లారీలను ఎప్పటికప్పుడు అన్‌లోడ్ చేస్తూ రోజువారీ అన్లోడ్ సామర్థ్యాన్ని పెంచాలని, ఎక్కడా లారీలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని అధికా రులను, మిల్లర్లను ఆదేశించారు. ఇంకా ధాన్యం నిల్వ చేయడానికి గోదాములను సిద్ధం చేయాల ని పౌర సరఫరాల అధికారికి సూచించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, రెవెన్యూ అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సామాన్యుల రెక్కల కష్టాలు సంపన్నులకు దోచిపెడుతున్న మోడీ: రమేష్







**తొలి సమయం, వనపర్తి జూన్ 09**

డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల రెక్కల కష్టాన్ని ప్రధాని నరేంద్ర మోడీ సం పన్నులకు దోచి పెడుతున్నారని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ ఆరోపించారు. మంగళవారం సిపిఐ ఆఫీస్‌లో మాట్లాడుతూ.. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపకం నిత్యవసర వస్తువుల ధరలన్నీ చుక్కలంటాయని, సామాన్యుడు కొని తిని బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కష్టజీవుల వేతనాలు ఆదాయం ఆదాయం పెరగకపోగా ధరలు మాత్రం పెరిగాయని కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉప్పు పప్పు నూనెలు సబ్బులు దుస్తులు అన్ని వస్తువులు, కూరగాయల ధరలు సైతం పెరిగాయి అన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయటం లేదని విధిలేక వారి శ్రమను తక్కువ ధరకే అమ్ముకుంటున్నారన్నారు. తక్కువ వేతనానికే పనిచేస్తుండగా పని గంటలు మాత్రం ఎనిమిది నుంచి పదికి పెంచడం దుర్మార్గమన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసుల వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా జరుగుతుందని వనపర్తి కలెక్టరేట్ వద్ద రేపు ఉదయం 11 గంటలకు ధర్నా ఉంటుందని పోరాటాలతో మోదీ మెడలు వంచేందుకునియోజకవర్గ వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, లక్ష్మీనారాయణ, విజయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటను ముద్దాడనున్న 9 తెగల ఆదివాసి సాంస్కృతిక ధర్మ యుద్ధ బహిరంగ సభ

**5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రత్యేక గిరిజన నియోజకవర్గాల అవకాశాలు అన్ని ఆదివాసీలకే..**

**తెలంగాణ రాష్ట్రంలో మేడారం, జోడేన్ ఘాట్‌లు పూర్తిస్థాయి ఏజెన్సీ మరియు చారిత్రిక నేపథ్యమున్న ఆదివాసీ తెగలు ప్రాంతాలు, కనుక పార్లమెంటరీ స్థానాలుగా ఏర్పాటుకు ప్రతిపాదన..**

**మహబూబాబాద్ (మానుకోట) , ఆదిలాబాద్ లలో కొంత మైదాన ప్రాంతం లో కలిసింది కనుక వలస కృత్రిమ గిరిజనుల వల్ల నష్ట పోతున్నాం..**

**కనుకే వాటిని జనరల్ చేసి , పూర్తి 5 వ షెడ్యూల్ ప్రాంతంతో కూడిన అసెంబ్లీ, పార్లమెంట్ నియజకవర్గాలు ప్రకటించాలి.ఆదివాసి 9 తెగల జేపీసీ చైర్మన్ చుంచు రామకృష్ణ**





**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్‌జూన్ 09:**

ప్రస్తుతం తెలంగాణలో ఆదిలాబాద్, మహబూబాబాద్ లు గిరిజన పార్లమెంటరీ నియోజకవర్గాలుగా కొనసాగడాన్ని ఆదివాసి సమాజం ఆక్షేపిస్తుందని, జరగనున్న డిలిమిటేషన్ ప్రక్రియలో వాటిని జోడెన్ ఘాట్ , మేడారం పేర్లతో పూర్తిస్థాయి ఆదివాసి అనుకూల గిరిజన నియోజకవర్గాలుగా మార్చాలని, ఆదివాసి 9 తెగల జేఏసీ చైర్మన్ చెంచు రామకృష్ణ తొలి సమయంతో మాట్లాడారు ...చుంచు రామకృష్ణ మాట్లాడిన వివరాల ప్రకారం...మైదాన ప్రాంత లంబాడాలు మరియు ఏజెన్సీ ప్రాంత ఆదివాసీలు మిశ్రమంగా ఉన్నారు, కనుక ఈ రెండు నియోజకవర్గాల్లోనీ మానుకోట నియోజకవర్గంలో జనాభా రీత్యా ఆదివాసీల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ, అన్ని ప్రధాన పార్టీలు లంబాడాలకు టికెట్స్ ఇవ్వడం వలన చట్టసభల్లో భారత రాజ్యాంగం గుర్తించిన ఆదివాసీల ప్రాతినిధ్యం శూన్యంగా మిగిలి. సమస్త రంగాల్లో ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరిగి చివరకు ఆదివాసీల ఉనికే అంతర్ధానమై పోతుందని, ప్రభుత్వాలు జరగబోవు డి లిమిటేషన్ ప్రక్రియలో మానుకోట స్థానాన్ని జనరల్ గా చెయ్యాలి అన్నారు, 5వ షెడ్యూల్ ను మైదాన ప్రాంతము నుండి వేరుపరిచి మేడారం ను ప్రత్యేక గిరిజన నియోజకవర్గంగా మార్చాలని కోరారు, అదేవిధంగా ఆదిలాబాద్ ను జనరల్ గా మార్చి, దానికి బదులుగా జోడెన్ ఘాట్ ను ప్రత్యేక పార్లమెంటరీ నియోజకవర్గంగా ఏర్పాటు చేసి ఏజెన్సీ లో ఆదివాసీల ఉనికిని కాపాడాలని, తెలంగాణలో పూర్వం ఉన్నటువంటి అసెంబ్లీ స్థానాలతో పాటు మరికొన్ని కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు కోసం ప్రతిపాదన చేస్తూ.. మొత్తం 14 అసెంబ్లీ నియోజక వర్గాల కోసం ప్రతిపాదన చేశారు..చుంచు రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం...గతంలో భద్రాచలం పార్లమెంటరీ నియోజకవర్గం గా కొనసాగి ఆదివాసీలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండేదన్నారు, 2008 నుండి భద్రాచలం కాకుండా మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంగా మారడం వలన ఆదివాసీల ఓట్ బ్యాంకు కొద్దిగాఎక్కువగా ఉన్నప్పటికీ ,అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు లంబాడాలకే సీట్లు కేటాయించడం వలన చట్టసభల్లో ఆదివాసీల ఉనికి ప్రశ్నార్థకం అవ్వడమే కాకుండా, భూమి , విద్యా ఉద్యోగ రంగాల్లో వెనుకబడి పోతున్నామని అన్నారు.. నూతనంగా జరగబోయే డి లిమిటేషన్ ప్రక్రియలోమైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ ని వేరు చేసే ప్రక్రియలో భాగంగా మానుకోటను జనరల్ స్థానంగా మారుస్తూ... 5వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న మేడారాన్ని ఆదివాసి అనుకూల ప్రత్యేక గిరిజన నియోజక వర్గంగా మార్చాలి అన్నారు.. పార్లమెంటరీ నియోజకవర్గం ఏర్పాటు కావడానికి ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గాలు అశ్వరావుపేట, భద్రాచలం, పినపాక,ఇల్లందు నియోజకవర్గాలతో పాటు. కొత్తగా కాటారం, పాకాల కొత్తగూడ, ఏటూర్ నాగారం, మైదాన ప్రాంతంగా ఉన్న వైరా నియోజకవర్గానికి బదులుగా ఏజెన్సీ పరిధిలోని మండలాలతో కూడిన ఎన్మూర్ ను అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని, మొత్తంగా ఉన్న ఈ 8 నియోజకవర్గాలను కలిపి ఐదవ షెడ్యూల్లోని మధ్య ప్రాంతంలో, ఆధ్యాత్మిక కేంద్రంగా , సమ్మక్క సారలమ్మ గద్దెలు లు కొలువైన మేడారం ను ఆదివాసి అనుకూల గిరిజన ప్రత్యేక పార్లమెంట్ నియోజకవర్గం గా ప్రకటించాలని కోరారు..ప్రస్తుతం గోండులు అధికంగా నివసించే ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ కు బదులు 5వ షెడ్యూల్ భూభాగంలోని చారిత్రిక ఆదివాసీ పోరాట వీరుడు కకుమ్రం భీమ్ పోరాట గడ్డ జోడే న్ ఘాట్ కేంద్రంగా ప్రత్యేక పార్లమెంట్ నియోజకవర్గంగా మార్చడానికి ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ నియోజకవర్గాలు బోథ్,ఖానాపూర్, ఆసిఫాబాద్ మూడింటితో పాటు ఉట్నూరు కేంద్రంగా ఒకటి, మరియు లక్సెట్టిపేట కేంద్రంగా ఒక రిజర్వ్ అసెంబ్లీ స్థానాలను ప్రకటించాలని, అదేవిధంగా నల్లమల లోని మన్ననూరు ఐటీడీఏ కేంద్రంగా అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పాటు చేసి నల్లమల చెంచుల అభ్యున్నతి ,చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు..తెలంగాణలోని 9 ఆదివాసీ తెగల నాయకులు, ఆదిలాబాదు గోండ్వానా రాయి సెంటర్, రాజ్ గోండు సేవా సమితి, ఆదివాసీ గుడేల పటేల్,దొర, పేరంటాల వ్యవస్థ, డా మైపతి అరుణ్ కుమార్ సారధ్యంలోని తుడుందెబ్బ , అన్ని డిపార్ట్మెంట్ లోని ఆదివాసీ రిటైర్డ్, ప్రస్తుత ఉద్యోగులు, ఆదివాసీ విద్యార్థులు, నిరుద్యోగులు, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి , ఆదివాసీ తలపతుల సంఘం ఆధ్వర్యంలో, ఆదివాసి 9 తెగల సాంస్కృతిక కళా రూపాలతో, దేశంలోనే నభూతో న భవిష్యత్తు అనే విధంగా సాంస్కృతిక ర్యాలీ, భారత రాజ్యాంగ హక్కుల కోసం , ఏజెన్సీ చట్టాల అమలు కోసం, చట్టసభల్లో 9 తెగల ఆదివాసీల ప్రాతినిధ్యం కోసం సాంస్కృతిక ధర్మయుద్ధం బహిరంగ సభ ను 9 డిసెంబర్ 2026 నాడు మహబూబాబాద్ ( మానుకోట) జిల్లా కేంద్రంగా లక్ష మంది పైబడి 9 ఆదివాసీ తెగల ప్రజలతో నిర్వహించడానికి కార్యాచరణ మొదలైందని, కలిసి వచ్చే సంఘాలు, నాయకులతో సెప్టెంబర్ 18 తేదీ నాడు పూర్తి స్థాయిలో సన్నాహక సభలు, సమావేశాలు, జోడయాత్ర వివరాలు వెల్లడిస్తామని ఆదివాసి 9 తెగల జేఏసీ చైర్మన్ చుంచు రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియ చేశారు...